## గౌరవ డాక్టరేట్లు పొందిన వారిని సత్కరించిన శాసనసభ్యులు పద్మారావు గౌడ్




ఇది కద నిజం,సికింద్రాబాద్ : మహాత్మా గాంధేయవాద సిద్ధాంతాన్ని ప్రోత్సహించే వారికి గౌరవ డాక్టరే ట్లు అందించే ప్రముఖ అమెరికన్ సంస్థ 'మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ (ఎం. జీ. జీ. పీ)' ద్వారా గౌరవ డాక్టరేట్లు సాధించిన డాక్టర్ గుడిదేవిని ప్రభాకర్ గౌడ్, డాక్టర్ సయ్యద్ ఉస్మాన్ అజార్, డాక్టర్ యడ్ల మధుకర్ లను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఘనంగా సత్కరించారు. ఆదివారం మోండా మార్కెట్ లోని తన నివాసంలో వారిని సత్కరించి డాక్టరేట్ సర్టిఫికేట్ లను అందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ మానవతా విలువల పరిరక్షణ, గాంధేయ వాద సిద్ధాంతల రక్షణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి ఉందని అన్నారు. శాంతి, మానవత్వం యొక్క తత్వ శాస్త్రం ఆధారంగా గౌరవ డాక్టరేట్లు అందించడం ప్రశంసనీయమని అన్నారు. డాక్టరేట్లు పొందిన డాక్టర్ గుడిదేవిని ప్రభాకర్ గౌడ్, డాక్టర్ సయ్యద్ ఉస్మాన్ అజార్, డాక్టర్ యడ్ల మధుకర్ లను పద్మారావు గౌడ్ అభినందించారు. ఎం. జీ. జీ. పీ. ప్రతినిధులు డాక్టర్ మైక్ లిట్‌మాన్, USA (గ్లోబల్ డైరెక్టర్) డా. హృషికేస్ ఆచార్య (ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్), డాక్టర్ సుప్రజా శ్రీనివాస్ ల పక్షాన ప్రతినిధిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఘనంగా ప్రపంచ హిప్పోపొటామస్ దినోత్సవం

ఇది కద నిజం,హైదరాబాద్, ఫిబ్రవరి 15: నగరంలోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో ఆదివారం ప్రపంచ హిప్పోపొటామస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వన్యప్రాణుల పట్ల పౌరులలో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ వేడుకలో భాగంగా జూలోని హిప్పోలకు ప్రత్యేక ఆహారాన్ని అందించారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జూ అధికారులు హిప్పోల కోసం ప్రత్యేకంగా నాలుగు భారీ కేకులను తయారు చేయించారు. గోధుమ తవుడు, బెల్లం, రోటీలతో పాటు క్యారెట్, అరటి, ఆపిల్, పుచ్చకాయ వంటి పండ్లు మరియు కూరగాయలతో కూడిన ఈ ఒక్కో కేక్ సుమారు 5 కిలోల బరువు ఉంటుంది. జూ ఫీడ్ స్టోర్ ఇన్‌ఛార్జ్ శ్రీమతి జె. మంజుల పర్యవేక్షణలో వీటిని సిద్ధం చేసి, జూలో ఉన్న పార్వతి, రజిత, గజిని, రమ అనే నాలుగు హిప్పోలకు అందించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జూ డిప్యూటీ క్యూరేటర్ జె. మురళీధర్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో హిప్పోల పాత్ర కీలకమని వివరించారు. ఏనుగు, ఖడ్గమృగం తర్వాత భూమిపై మూడవ అతిపెద్ద క్షీరదాలైన హిప్పోలు.. ప్రధానంగా ఆఫ్రికా ప్రాంతాల్లో కనిపిస్తాయని తెలిపారు. మగ హిప్పోలు 2000 కిలోలు, ఆడవి 1500 కిలోల వరకు బరువు ఉంటాయని, ఇవి ఒక రోజులో దాదాపు 100 కిలోల మేతను తింటాయని ఆయన పేర్కొన్నారు.





నెహ్రూ జూలాజికల్ పార్క్ చరిత్రలో అత్యంత పురాతనమైన హిప్పోగా పేరొందిన 'పార్వతి' ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 52 ఏళ్ల వయస్సులోనూ ఈ ఆడ హిప్పో ఎంతో చురుగ్గా, ఆరోగ్యంగా ఉండటం విశేషమని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కరుణాకర్, PRO హనిఫుల్లా, జూ ఎడ్యుకేషన్ ఆఫీసర్ దీపక్ తరుణ్, జంతు సంరక్షకులు మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## పేదలకు వైద్య సేవల ప్రాముఖ్యత

### మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్



ఇది కద నిజం,సికింద్రాబాద్ : పేద రోగులను ఆదుకొనేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధిని తాము సద్వినియోగం చేసుకుంటామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన శ్రీనివాస్ నగర్ లోని ఎం.జీ.స్టాలిన్, మేడిబావికి చెందిన అలివేటి పుష్పలత, విజయపురి ప్రాంతానికి చెందిన డీ.ఎస్.ఆర్. కుమారి లు అస్వస్థతకు గురై, సితఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయాన్ని సహాయానికై ఆశ్రయించారు. వెంటనే స్పందించిన శాసనసభ్యులు పద్మారావు గౌడ్ వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలను పొందేందుకు వీలుగా ఎల్.ఓ.సి. పత్రాలను తన కార్యాలయంలో అందించారు. స్టాలిన్ కు రూ.2 లక్షలు, పుష్పలతకు రూ. 2.20 లక్షలు, కుమారికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ. 4.70 లక్షల విలువజేసే ఎల్.ఓ.సీ. పాత్రలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలను అందించడంలో తాము అగ్ర స్థానంలో నిలుస్తామని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన ప్రజల సమస్యల పరిష్కారానికి సితాఫలమండిలోని తమ క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో యువ నేత రామేశ్వర్ గౌడ్, సమన్వయకర్త రాజ సుందర్, స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి వారదులు

### బీఆర్‌ఎస్‌ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పై.వివేకానంద





కుత్బుల్లాపూ, 15 ఫిబ్రవరి (ఇది కద నిజం): సూరారం 129 డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ నగర్ నూతన సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు బీఆర్‌ఎస్‌ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద, ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, కాలనీ సమస్యలను పరిష్కరించడంలో అవి వారధుల్లా పనిచేస్తాయని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి ఒకరికి ఒకరి పరస్పర సహకారం ఎంతో అవసరమని అన్నారు. అలాగే ఎమ్మెల్యే, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. నూతన కమిటీ ప్రజలకు సేవలందిస్తూ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు బషీరుద్దీన్, కాలనీ వాసులు ఖలీముద్దీన్, శ్రీనివాస్, మానిక్యం, కృష్ణ రెడ్డి, నాగరాజు యాదవ్, యాసీన్, సంధ్య రాణి, అఖిల, షంషాద్ బేగం, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





కుత్బుల్లాపూర్, 15 ఫిబ్రవరి (ఇది కద నిజం): శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నందీశ్వర ఆలయం నందు మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి దీనికి కాలనీవాసులు అలాగే శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం అయోధ్య నగర్ సభ్యులందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసారు ఈకార్యక్రమంలో పాల్గొని ప్రతేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొనవారు అధ్యక్షులు కొత్తపల్లి కృష్ణ చారి, సలహాదారులు బాలరాజ్ చారి, నారాయణ చారి, ప్రధాన కార్యదర్శి ఎం వి ప్రవీణ్ చారి, క్యాషియర్ వడ్ల రమేష్ చారి, ఆంజనేయులు చారి, ఉపాధ్యక్షులు ఎస్ జగన్నాత్ చారి, కే జనార్దన్ చారి, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి



ఇనుగుర్తి, 15 ఫిబ్రవరి (ఇది కద నిజం): బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఇనుగుర్తి మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూజలు చేసి, జోగు బండార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ సంఘం అధ్యక్షులు హరిచంద్ నాయక్, ఉపాధ్యక్షులు భూక్య ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి భానోత్ రాజు, కోశాధికారి బానోత్ మోహన్, కమిటీ సభ్యులు ఇస్లావత్ బాలు, బానోత్ బాలు, మీటు నాయక్, బానోత్ సూర్య నాయక్, భానోత్ రామన్న, గూగుల్ నరేందర్, బానోత్ వీరన్న, భీమా, సంతోష్, మంగ్య, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ



ఆల్విన్ కాలనీ, 15 ఫిబ్రవరి (ఇది కద నిజం): మహాశివరాత్రి శుభ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్లోని ఆలయాలన్నీ శివనామాస్మరణతో మార్మోగాయి. శివరాత్రి సందర్భంగా డివిజన్ పరిధిలోని ఇంద్రహిల్స్. రాఘవేంద్ర నగర్ కాలనీ. ఆల్విన్ కాలనీ ఫేస్ 2. రాఘవేంద్ర నగర్. తులసి నగర్ ఫేస్ 2. ఎన్టీఆర్ నగర్. తదితర దేవాలయాలను ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. శేర్లింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్డ రామకృష్ణ గౌడ్. సమ్మారెడ్డి. శివరాజ్ గౌడ్. పోశెట్టి గౌడ్. మున్నాభాయ్. పలువురు నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రిక




కుత్బుల్లాపూర్, 15 ఫిబ్రవరి (ఇది కద నిజం): గాజుల రామారం పరిధిలోని మెట్టుకానీగూడలో 22-02-2026 ఆదివారం రోజున నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు పరుశ శ్రీశైలం యాదవ్, పరుశ శ్రీనివాస్ యాదవ్, పారుశ పాండు యాదవ్, యాదగిరి యాదవ్, నగేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, సాధు యాదవ్, జగన్ ముదిరాజ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి




సూర్యాపేట, 15 ఫిబ్రవరి (ఇది కద నిజం): రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశంల మేరకు తేదీ. 16.02.2026 న నూతనంగా ఎన్నిక,కాబడిన పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం, మరియు ఛైర్పర్సన్ మరియు వైస్ ఛైర్పర్సన్ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. అని ఎన్నిక నిర్వహణ అధికారి ఆర్. వేణుమాధవ్ రావు జిల్లా సహాయ ఎన్నికల అధికారి మరియు మున్సిపల్ కమీషనర్ సి. ఎచ్. హన్మంత రెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలో భాగంగాఉ. 11.00లకు ఎన్నిక కాబడిన సభ్యుల చే,ప్రమాణ స్వీకారం అతదుపరి మ. 12.30 ని"లకు ఛైర్పర్సన్ మరియు వైస్-ఛైర్పర్సన్ ఎన్నిక నిర్వహించడం జరుగునన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా శివాలయాలను దర్శించుకున్న : ప్రేమ కుమార్



కూకట్ పల్లి, 15 ఫిబ్రవరి (ఇది కద నిజం): మహాశివరాత్రి శుభ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం భారత్ నగర్ కాలనీ లోని శ్రీ హరిహరక్షేత్ర దేవస్థానం చైర్మన్ నాగిరెడ్డి ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పర్వదిన పూజలలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివాస్ , బందిరెడ్డి గోపి,గుడి కమిటీ నెంబర్లు బిక్షపతి గౌడ్ వెంకటపతి రాజు సత్యనారాయణ నాగేంద్ర కుమార్ మన్నెమ్మ వర్రె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

